PSU Connect
News update on PSUs



• Daily Newsletter

Saturday, January 16 , 2021

### Union Defence Minister Shri Rajnath Singh visits BEML

New Delhi: Union Defence Minister Shri Rajnath Singh visited the BEML manufacturing facility at Bengaluru and also unveiled India's first indigenously developed Driverless Metro Car. Shri Rajnath Singh said I'm proud of the good work the team of engineers and technicians are doing at BEML. They are the real warriors of 'Atmanirbhar Bharat', taking India ahead.



**https://egov.eletsonline.com**

# Defence Minister Rajnath Singh unveils India's First Indigenously Designed & Developed Driverless Metro Car

*By* Elets News Network   Posted on January 16, 2021




Defence Minister of India, **Rajnath Singh**, on January 15, unveiled state-of-the-art '**Driverless Metro Car**' for Mumbai Metropolitan Region Development Authority (MMRDA) at a function held at BEML's Bangalore Complex in the presence of Raj Kumar, Secretary (Defence Production), Dr Deepak Kumar Hota, Chairman & Managing Director, BEML Ltd and host of senior officials.

At the same function, the Minister, also virtually launched the Aerospace Assembly Hangar, situated within BEML's Bangalore Complex, and unveiled first indigenously manufactured Tatra Cabin by BEML.

At BEML's Bangalore Complex, the Defence Minister inspected the Rail Hangars, the array of BEML equipment on display (from its Defence & Aerospace, Mining & Construction and Rail & Metro Divisions) and the newly launched Industrial Design Centre.




Speaking on the occasion he said, "I am truly overwhelmed with what I have seen at BEML manufacturing facility today. I'm proud of the good work that the team of engineers and technicians are doing at BEML. I would also like to congratulate but bow before each and every member of BEML and wish that the wonderful work that is being done by the company should be made known to the nation. They are the real warriors of 'Atmanirbhar Bharat', taking India ahead."

Welcoming the Minister, Dr Hota said, "The Defence Minister's visit to BEML is a true reflection of the unstinted support and encouragement that he is providing. BEML's foray into metro manufacturing has been a defining moment in the urban transportation scenario in India. With a major market share in the country in direct competition with well-established international players, BEML has made its mark as the only Indian company in this high technology field."



Indigenously designed & developed state-of-the-art Driverless Metro trains are being manufactured at BEML's Bangalore Complex. The cars will operate on 25 kV AC traction power and equipped with CCTV

surveillance and with the provision to carry passenger bi-cycles in the coaches. The cars are made up of stainless steel body with a capacity of carrying 2280 passengers in 6 cars Metro train-set.

BEML bagged a total order of 576 cars for MMRDA's MRS1 project, the largest order ever, amidst stiff completion in the presence of international players and the supply is scheduled progressively up to January 2024.

It may be recalled that BEML opened its Depot office recently at Charkop Metro Depot, MMRDA, Mumbai for commissioning, testing and round the clock services for Driverless Metro cars.



Currently, BEML's order book position looks healthy at over Rs 12,000 crore and with the Government's push for 'Atmanirbhart

' it may grow further.



# भारत की पहली स्वदेश निर्मित चालकरहित मेट्रो कार का उद्घाटन रक्षा मंत्री ने किया

**बेंगलूरु/भाषा**

रक्षा मंत्री राजनाथ सिंह ने शुक्रवार को देश की पहली स्वदेश निर्मित चालक रहित मेट्रो कार का यहां बीईएमएल विनिर्माण केंद्र में उद्घाटन किया। निर्माण संयंत्र का दौरा करने वाले रक्षा मंत्री ने कहा कि भारत अर्थ मूवर्स लिमिटेड (बीईएमएल) के बेंगलूरु मुख्यालय में इंजीनियरों और तकनीशियनों की टीम अच्छा काम कर रही है जिसपर उन्हें गर्व है। उन्होंने ट्वीट किया, वे (इंजीनियर और तकनीशियन) आत्मनिर्भर भारत के वास्तविक योद्धा हैं, जो भारत को आगे ले जा रहे हैं।

बीईएमएल के मुताबिक, अत्याधुनिक चालक रहित मेट्रो कार कंपनी के बेंगलूरु परिसर में बनाई जा रही है जो स्टेनलेस स्टील से बनी है और छह कारों वाली मेट्रो ट्रेन में 2,280 यात्रियों को ढोने की क्षमता है। बीईएमएल को मुंबई महानगर क्षेत्र विकास प्राधिकरण (एमएमआरडीए) की एमआरएस1 परियोजना के लिए कुल 576 कारों के निर्माण का ऑर्डर मिला है और जनवरी 2024 तक इनकी आपूर्ति शुरू हो जाएगी।

इस अवसर पर सचिव (रक्षा उत्पादन) राजकुमार, बीईएमएल लिमिटेड के अध्यक्ष और प्रबंध निदेशक दीपक कुमार होता मौजूद थे। होता ने कहा, बीईएमएल का मेट्रो निर्माण में प्रवेश करना भारत के शहरी परिवहन परिदृश्य के लिए निर्णायक क्षण है।

सिंह ने बेंगलूरु परिसर में एयरोस्पेस असेंबली हैंगर का डिजिटल उद्घाटन किया और बीईएमएल द्वारा निर्मित पहले स्वदेशी टाट्रा कैबिन का भी उद्घाटन किया।



డ్రైవర్ రహిత మెట్రోరైల్‌ను ఆవిష్కరిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



మెట్రో రైల్ కోచ్‌ను పరిశీలిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# దేశంలోనే తొలి డ్రైవర్ రహిత మెట్రో రైలు

**» స్వదేశీ కోచ్‌లను ఆవిష్కరించిన రాజ్‌నాథ్ సింగ్**

బెంగళూరు, జనవరి 15: మెట్రో రైళ్ల చరిత్రలోనే విప్లవాత్మక మార్పునకు బెంగళూరు వేదికైంది. బెంగళూరులోని బీఈఎంఎల్ కాంప్లెక్స్‌లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దేశంలోనే తొలి డ్రైవర్ రహిత మెట్రో రైలు కోచ్‌లను లాంఛనంగా ఆవిష్కరించారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా కేంద్ర రక్షణ రంగ సంస్థ బీఈఎంఎల్ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో, అత్యాధునిక సౌకర్యాలతో డ్రైవర్ రహిత మెట్రో కార్లను రూపొందించింది. ఈ సందర్భంగా బీఈఎంఎల్ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను రాజ్‌నాథ్ ప్రత్యేకంగా అభినందించారు. పూర్తి స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేసిన 6 కోచ్‌ల రైలు ఏకకాలంలో 2,280 మంది ప్రయాణికులను తీసుకెళ్తుంది. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ 576 కోచ్‌లకు ఆర్డర్ ఇచ్చిందని, 2024 జనవరి నాటికి వాటిని సిద్ధం చేసి అప్పగిస్తామని బీఈఎంఎల్ సీఎండీ దీపక్‌కుమార్ హోటా వెల్లడించారు. మెట్రో రైళ్ల సాంకేతికతలో ఇదొక నూతన అధ్యాయమని ఆయన అన్నారు. అంతకుముందు రాజ్‌నాథ్‌సింగ్ బీఈఎంఎల్ ఉత్పాదనా కేంద్రాన్ని కూడా పరిశీలించారు.

# వైసీపీ మంత్రిలా డీజీపీ తీరు: జవహర్

**» ఒక్కరోజులోనే 'కుట్ర' ఎలా చేరింది: అచ్చెన్నాయుడు**

**» సవాంగ్ ఐపీఎస్ కాదు... వైపీఎస్: అయ్యన్న**

అమరావతి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): డీజీపీ గౌతం సవాంగ్‌పై టీడీపీ విరుచుకుపడింది. దేవాతా మూర్తుల, దేవాలయాల ధ్వంసం ఘటనల్లో రాజకీయ కుట్ర కోణమంటూ ఆయన చేసిన ప్రకటనపై పలువురు టీడీపీ నేతలు మండిపడ్డారు. శుక్రవారం పలువురు మీడియాతో మాట్లాడారు. డీజీపీ ప్రభుత్వ అధికారిగా కాకుండా వైసీపీ ప్రభుత్వంలో మంత్రి మాదిరిగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి జవహర్ విమర్శించారు. ఆలయాల్లో విధ్వంసం సృష్టించిన వారిని పట్టుకోవడం చేతగాక వాటిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని పట్టుకొని కేసులు పెట్టి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రులు, వైసీపీ ప్రజాప్రతినిధులు ఎంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడినా, మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యానించినా కేసులు పెట్టరని అన్నారు. కానీ ఆలయాల్లో అపచారం జరిగిందని సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే మాత్రం వారు కుట్రదారుల మాదిరిగా డీజీపీకి కనిపిస్తారని విమర్శించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శుక్రవారం ఇదే అంశంపై ట్వీట్ చేశారు. "ఒక రోజు ముందు డీజీపీ విలేకరుల సమావేశం పెట్టి విగ్రహాల ధ్వంసంలో ఏ రాజకీయ కుట్ర లేదని చెప్పారు. మర్నాడే అది రాజకీయ కుట్రలాగా ఎలా కనిపించింది? విగ్రహాల ధ్వంసం.. పిచ్చోళ్ళు, దొంగలు, జంతువుల పనని నిన్నే మీరే చెప్పారు. తాడేపల్లి కాంపౌండ్ తలంటినట్లుంది. గుడులు, విగ్రహాలు ధ్వంసం చేసిన వారిని పట్టుకోవడం చేతగాక సోషల్ మీడియాలో పోస్టింగులు ఫార్వాడ్ చేసిన టీడీపీ సానుభూతిపరులను నిందితులుగా చూపిస్తున్నారు. ఎందుకీ డ్రామాలు? మీరు డీజీపీ కంటే కూడా వైసీపీ అధికార ప్రతినిధిగా బాగా సరిపోతారు" అని ఎద్దేవాచేశారు. "సవాంగ్ ఐపీఎస్ కాదు.. వైపీఎస్. హిందూ దేవతామూర్తుల విగ్రహాలను తానే ధ్వంసం చేయిస్తున్నానని చెప్పిన పాస్టర్ ప్రవీణ్ ఒక వైసీపీ ఎంపీతో ఉన్నారు. ఆ ఎంపీని అరెస్టు చేశారా? కర్నూలు జిల్లాలో విగ్రహాల ధ్వంసం సంఘటనలో వైసీపీ నేత ఒకరు ఉన్నారు. ఆయన పేరు ఎందుకు చెప్పలేదు? పూజారిని కొరడాతో కొట్టిన పేర్లు మీ జాబితాలో లేవేమిటి? పోస్టు పీకేస్తామని తాడేపల్లి ప్యాలెస్ నుంచి వార్నింగ్ వచ్చిందా? ఒక్క రోజులో నాలిక మడతేసి ప్రతిపక్షాల రాజకీయ కుట్ర అంటున్నారు?" అని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ట్వీట్ చేశారు. ప్రతిపక్షాలపై కుల, మత, రాజకీయ ఆరోపణలు చేస్తున్న డీజీపీ.. తనపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని టీడీపీ అధికార ప్రతినిధి ఎన్‌బీ సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఒంటెను ఢీకొని స్టార్ బైకర్ మృతి

జైపూర్, జనవరి 15: బైక్‌పై అనేక దేశాలు చుట్టొచ్చిన స్టార్ బైకర్ కింగ్ రిచర్డ్ శ్రీనివాసన్ రోడ్డు ప్రమాదంలో ఒంటెను ఢీకొని దుర్మరణం పాలయ్యారు. రాజస్థాన్‌లోని జైసల్మర్ జిల్లాలో బుధవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. బెంగళూరుకు చెందిన శ్రీనివాసన్ బైక్‌పైనే ఆసియా, ఐరోపా, అమెరికా, ఆస్ట్రేలియా.. ఇలా అనేక దేశాలు చుట్టొచ్చారు. బెంగళూరుకే చెందిన నారాయణ్, చెన్నైకి చెందిన విజయ్, వేణుగోపాల్‌లతో కలిసి శ్రీనివాసన్ మరో టూర్ ప్లాన్ చేశారు. అది ఈ నెల 23న బెంగళూరులో ముగియాల్సి ఉంది. ఈ క్రమంలో రాజస్థాన్‌లోని జైసల్మర్ జిల్లాలో బుధవారం రాత్రి రోడ్డుపై ప్రయాణిస్తుండగా.. ఫతేగఢ్ వద్ద ఉన్నట్టుండి ఒక ఒంటె శ్రీనవాసన్ బైక్‌కు అడ్డుగా వచ్చింది. దాన్ని ఢీకొట్టడంతో ఆయన తలకు బలమైన గాయాలై మృతిచెందారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు పోలీసులు వెల్లడించారు.

## 19న ఈశాన్య రుతుపవనాల నిష్క్రమణ

అమరావతి, విశాఖపట్నం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తమిళనాడులో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఒకటి, రెండు రోజుల్లో ఉపరితల ఆవర్తనం బలహీనపడి వర్షాలు తగ్గనున్నాయని వాతావరణ శాఖ అంచనా తెలిపింది. దీంతో దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల్లో అక్టోబరు నుంచి జనవరి వరకు వర్షాలకు దోహదపడే ఈశాన్య రుతుపవనాలు ఈ నెల 19న నిష్క్రమిస్తాయని పేర్కొంది. వీటి ప్రభావంతో సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 296 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, డిసెంబరు 31 నాటికే 370 మి.మీ (25.1 శాతం అధికం) వర్షపాతం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికీ 21.4 శాతం వాన లోటు కొనసాగుతోంది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా రానున్న నాలుగు రోజులు పొడి వాతావరణం ఉంటుందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. తూర్పు గాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా కోస్తాంధ్రలో 1-2డిగ్రీలు అధికంగా.. రాయలసీమలో 2 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. సముద్రం నుంచి తేమ గాలులు వస్తుండడంతో అనేకచోట్ల దట్టంగా మంచు కురుస్తోంది.

### 18 నుంచి వర్చువల్ సదస్సు

'రుతుపవనాలు, మేఘాలు, అవపాత ప్రక్రియ' అనే అంశాలపై జాతీయ స్థాయిలో వర్చువల్‌గా వార్షిక సదస్సు ఈ నెల 18నుంచి 20 వరకు జరగనుంది. కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ, ఐఎండీ, ఎన్‌సీఎంఆర్‌డబ్ల్యూఎఫ్, ఐఎంఎస్, ఐఐటీఎం, సావిత్రీబాయి పూలే విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 3 రోజులు జరిగే ఈ సదస్సులో దేశ వాతావరణ పరిస్థితులపై నిపుణులు మేధోమధనం చేయనున్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా తెలిపారు.

## మత్స్య సంపదలో భారీగా మైక్రోప్లాస్టిక్స్!

పణజి, జనవరి 15: సముద్రంలో దొరికే చేపలు, రొయ్యలు, పీతలను ఆహారంలో తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. కానీ.. సీఫుడ్ కూడా ఎంతో కలుషితమైపోయిందని, మత్స్య సంపదలో మైక్రోప్లాస్టిక్స్ అధిక మోతాదులో ఉన్నాయని గోవాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (ఎన్ఐవో) పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. గోవాలోని సాల్ ఎస్ట్యురీ ప్రాంతంలో సేకరించిన చేపలు, ఇతర జీవరాశి నామూనాల్లో మైక్రోప్లాస్టిక్స్ ఆందోళనకర స్థాయిలో ఉన్నట్టు వారు గుర్తించారు. డాక్టర్ మహువా సాహా నేతృత్వంలో రెండేళ్లపాటు సాగిన ఈ అధ్యయనంలో ఆ ప్రాంతంలోని నీరు, మొక్కలు, జీవరాశిలో మైక్రోప్లాస్టిక్స్ ఉన్నట్టు వెల్లడైంది. అధ్యయనంలో భాగంగా పరిశోధకులు గోవాలో స్థానిక జాలరుల నుంచి కొన్ని రకాల చేపలు తీసుకుని వాటిపై అధ్యయనం చేశారు. అయితే సాల్ ఎస్ట్యురీ ప్రాంతంలో సేకరించిన వాటిలో మైక్రోప్లాస్టిక్స్ ఎక్కువ మోతాదులో ఉన్నట్టు వారు వెల్లడించారు.